
# అమ్మా!......

**శ్రీనర సిద్ధార్థ**



"అమ్మా...! ఆకలేస్తుంది అన్నం పెట్టమ్మా"

"ఆ...అయిపోయింది ఒక్క నిమిషం ఉండు చిన్నా! పెట్టేస్తాను."

"ఏంటమ్మా! ఇంకా వంట చేయలేదా? నాకు స్కూల్‌కి టైమ్ అయిపోతుంది."

"అయిపోయిందిరా చిన్నా!...ఇదిగో వడ్డించేస్తున్నా. నీకిష్టమని ఆమ్లేట్ వేస్తున్నాను" అంటూనే కంచంలోకి అన్నం వడ్డించటానికని హస్తం కోసం వెతికింది శాంతమ్మ. సమయానికి స్నేహితులు, చుట్టాలే కాదు ఈ సామాన్లు కూడా కనిపించవు అప్పుడప్పుడు. హస్తం కోసం వెతుకుతూ కూర్చుంటే కొడుక్కి ఆలస్యం అయిపోతుందని అంత వేడి అన్నాని చేయి కాలిపోతున్నా కూడా పట్టించుకోకుండా చేతితోనే వడ్డించేసి, అన్నం చల్లారటానికని ఫ్యాన్ వేసింది శాంతమ్మ. మనిషి పోకడ, వర్షం రాకడనయినా ఖచ్చితంగా చెప్పగలమేమో కానీ, కరెంటు ఎప్పుడు పోతుందో, ఎప్పుడు వస్తుందో మాత్రం సుమారుగానయినా చెప్పలేము.

సంతోష్ సరిగ్గా భోజనం దగ్గర కూర్చునే సమయానికి కరెంటు పోయింది. స్కూల్‌కి వెళ్ళాలనే తొందరలో వేడిగా ఉన్న అన్నంలో చేయి పెట్టేసరికి, చురుక్కుమని చేయి కాలడంతో "ఏంటమ్మా! ఓ అరగంట ముందే వండితే ఏమయ్యింది? ఇంత వేడిది ఎలా తినేది?" అంటూ చిరాకుగా అన్నం మీద కోపాన్ని అమ్మ మీద చూపాడు సంతోష్. నిన్న అరగంట ముందు వండటం వలన చల్లబడిపోయిందని చిరాకుపడిన సంతోష్ ఈ రోజు వేడిగా వున్నందుకు చిరాకు ప్రదర్శిస్తుంటే మనసులోనే నవ్వుకొని విసన కర్రతో విసురుతూ వేడిగా వున్న అన్నంతో పాటు, చిరాకుతో వున్న కొడుకు కోపాన్ని కూడా చాల్లార్చేసింది శాంతమ్మ.

భోజనం అయిన తరువాత "అమ్మా...నేను స్కూల్‌కి వెళ్తాను" అంటూ బయలుదేరాడు సంతోష్.


"చిన్నా! ఎన్నిసార్లు చెప్పాలిరా, ఎక్కడికైనా వెళ్ళేటప్పుడు వెళ్తాను అనకూడదు. వెళ్ళొస్తాను అనాలని." ఒక్కగానొక్క కొడుకు మీద ఉన్న ప్రేమకొద్దీ అనాదిగా వస్తున్న మూఢనమ్మకాల వల్ల కలిగిన భయంతోఅలా అంది శాంతమ్మ.

అమ్మ మాటలు విన్న సంతోష్ ఒక్కసారి వెనక్కి తిరిగి "నీకు ఎన్ని సార్లు చెప్పానమ్మా! నన్ను చిన్నా అని పిలవద్దు, నా పేరు పెట్టి సంతోష్ అని పిలవమని" నవ్వుతూ సరదాగా ఎదురు ప్రశ్నించాడు సంతోష్.

"నిన్ను చిన్నప్పటి నుంచీ ముద్దుగా చిన్నా అని పిలవటం అలవాటయిపోయిందిరా."

"నేను వెళ్ళొస్తాను" అంటూ స్కూల్‌కి వెళ్ళిపోయాడు సంతోష్.

స్కూల్‌కి వెళ్తున్న సంతోష్‌ని ద్వారం దగ్గర నిలబడి చూస్తూ, ఆనందాన్నంతా కళ్ళలోనే బంధించేసింది శాంతమ్మ. సంతోష్ తప్ప, నా అంటూ చెప్పుకునే వారు ఎవరూ లేని ఏకాకి



## మారిపోయావంటున్న అక్షయ్

రొమాంటిక్ హీరో అక్షయ్ కుమార్ నేను మారానో లేదో టీనాకు తెలుసు అంటున్నాడు. టీనా ఎవరా అనుకుంటున్నారా? కంగారుపడకండి. ట్వింకిల్ ఖన్నాను అక్షయ్ ముద్దుగా టీనా అని పిలుస్తాడు. అక్షయ్ కుమార్ నిజంగా మారాడో లేదో అని తెలుసుకోవాలంటే ట్వింకిల్‌కు బదులు బిపాసాను అడగాల్సిందే. అక్షయ్ ఈ మధ్య బిపాసాపై చాలా ఇంట్రెస్ట్ చూపిస్తున్నాడు. ట్వింకిల్ గర్భవతి కావడంతో అక్షయ్ రహస్య ప్రేమకలాపాలకు అవకాశం కలగడంతో మళ్ళీ హీరోయిన్ల వెంట పరిగెట్టడం మొదలు పెట్టాడు.

శాంతమ్మ. ఈ కాలంలో ప్రతి మనిషి జీవితం నడిచేది కాళ్ళ మీద కాదు. కాసుల మీద. అవి ఎవరి దగ్గర ఎక్కువగా వుంటే వాళ్ళ జీవిత రథం హుషారుగా పరుగెడుతుంది. లేనివాళ్ళ దగ్గర కూలబడిపోతుంది. తీపి ఉన్న చోట చీమలు చేరటం ఎంత సహజమో, డబ్బున్న వారి చుట్టూ బంధువులు, స్నేహితులు చేరి అభిమానపు జల్లులు కురిపించటం అంతే సహజం. లేని వారు అన్ని విషయాల్లోనూ లేని వారే. శాంతమ్మ భర్త అర్ధాంతరంగా చనిపోయిన తరువాత నుండీ శాంతమ్మ ఇళ్ళల్లో కూలి పనులు చేసుకుంటూ, బాధలన్నీ భరిస్తూ బ్రతికేది కేవలం సంతోష్ కోసం, వాడి భవిష్యత్ కోసం. చాలా మంది తండ్రుల సంపాదన వెనుక అజమాయిషీ ఉంటుంది. కానీ ఏ తల్లి సంపాదన వెనుకయినా అనురాగం మాత్రమే కనిపిస్తుంది.


ఒక రోజు శాంతమ్మ పనులన్నీ చూసుకొని ఇంటికి వచ్చేసరికి చీకట్లో మంచం మీద సంతోష్ పడుకుని ఉండటం చూసి..."నాన్నా..చిన్నా! ఏం పడుకున్నావు?" అంటూ లైట్ వేసి సంతోష్ దగ్గరకు వెళ్ళి మంచం మీద కూర్చుని సంతోష్ ఒంటి మీద చేయి వేసింది. సంతోష్ వళ్ళు కొద్దిగా వేడిగా కాలుతుండడంతో ఆ క్షణమే భయం, ఆందోళన, బాధ అన్నీ ఒక్కసారిగా శాంతమ్మని ఆవహించాయి. వెంటనే రిక్షాలో డాక్టర్ దగ్గరకు తీసుకువెళ్ళి చూపించింది. డాక్టర్ శాంతమ్మతో "ఏం పరవాలేదు. కొద్దిగా జ్వరం వచ్చింది. నేను రాసిన మాత్రలు వాడితే రెండు, మూడు రోజుల్లో పూర్తిగా తగ్గిపోతుంది" అని చెప్పినా సరే శాంతమ్మ మనసు కుదుట పడలేదు. ఓ దేవుడికి గుడి చుట్టూ పొర్లు దండాలు పెడతానని, ఓ దేవతకి ఏడు వారాల పాటు ఉపవాసం చేస్తానని ఇలా కనిపించిన ప్రతి రాయికి ఆ మూడు రోజుల్లో ముక్కోటి దేవతలకు మొక్కుకుంది శాంతమ్మ. నాల్గవ రోజు సంతోష్‌కి పూర్తిగా జ్వరం తగ్గిపోవటంతో శాంతమ్మ మొహంలో సంతోషం చిగురించింది.

సంతోష్‌కి టెన్త్ క్లాస్ పరీక్షలు దగ్గర పడడంతో వాడిని రాత్రిళ్ళు దగ్గరుండి చదివించి, ఉదయాన్నే లేపి చదివించడం వలన సంతోష్‌తో పాటు శాంతమ్మకి నిద్ర కరువయింది. సంతోష్ పరీక్షలు రాయటానికి వెళ్ళే ముందు ప్రతి రోజూ దేవుడికి మొక్కుకుని,ఎదురెళ్ళి పరీక్షలు రాయటానికి పంపించేది.

టెన్త్ క్లాస్ రిజల్ట్స్ వచ్చాయి. సంతోష్‌కి మంచి మార్కులు వచ్చాయి. ఈ విషయం తెలిసిన శాంతమ్మ ఆనందానికి అవధుల్లేవు. తెలిసిన వాళ్ళకి, తెలియని వాళ్ళకి అందరికీ తన కొడుకు గురించి గొప్పగా చెప్పింది. తనే స్వయంగా స్వీట్స్ చేసి తనకు తెలిసిన వాళ్ళందరికీ పంచి పెట్టింది. ఈ ఆనందం కొద్ది గంటల్లోనే ఆలోచనల్లో పడేసింది శాంతమ్మని. సంతోష్ ఇంటర్ ప్రైవేట్ కాలేజీలో చేరుతానని, గవర్నమెంట్ కాలేజీలో అయితే చదువు బాగా చెప్పరని, తనకంటే తక్కువ మార్కులు వచ్చిన వాళ్ళంతా ప్రైవేట్ కాలేజ్‌లో చేరుతున్నారని, తాను ఇంజనీర్ కావాలంటే ప్రైవేట్ కాలేజీలోనే చేరాలని చెప్పాడు. చాలా మంది కూడా సంతోష్‌ని ప్రైవేట్ కాలేజీలో జాయిన్ చేస్తే భవిష్యత్ బాగుంటుందని సలహా ఇచ్చారు. పైసా ఖర్చులేనిది కాబట్టి సలహా అందరూ ఇచ్చారు. సహాయం చేసేవారే ఎవరూ కనిపించలేదు శాంతమ్మకి.

సంవత్సరానికి పదిహేను వేల రూపాయలు ఫీజు కట్టాలంటే మాటలా, సంవత్సరం మొత్తం కష్టపడినా సంపాదన పదివేలు దాటదు. పోనీ ఎవరినైనా అప్పు అడుగుదామంటే అంత డబ్బు నాకు ఎవరు ఇస్తారు? రామ్మోహనరావు గారిని అడిగితే...? ఈ ఊరిలో మంచి వ్యక్తిగా పేరు, డబ్బు ఉన్న వారాయన. స్త్రీ సంక్షేమానికి ఎన్నో పనులు చేశారని అంటుంటారు. అవి ఏంటో చాలా మందికి తెలియవు. ఏది ఎలా వున్నా ఆయన ఇంట్లో పని మనిషిగా చేస్తున్న నాకు తెలిసిన విషయం మాత్రం ఆడవాళ్ళంటే గౌరవం చూపిస్తారాయన. ఆయన్ని అడిగితే ప్రయోజనం ఉండొచ్చు. ఒకవైపు ఇంట్లో పనులు పరుగులు పెడుతూ చేసుకుంటూనే మరో వైపుఆలోచనల వెనుక పరుగెడుతోంది శాంతమ్మ. అనుకున్న విధంగానే రామ్మోహనరావు గారిని కలిసి విషయం అంతా చెప్పి కొద్దిగా డబ్బు అప్పుగా ఇచ్చి సహాయం చేయమని అడిగింది..

"చూడు శాంతా! నీకు డబ్బు ఇవ్వటానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు..." రామ్మోహనరావు గారి మాటలు వినగానే చెప్పలేనంత ఆనందంతో





## ఐశ్వర్య అత్యాశ

యాక్షన్ హీరో సన్నీడియోల్ నిర్మిస్తున్న 'భగత్‌సింగ్' చిత్రంలో నటించడానికి ఐశ్వర్యా రాయ్ 50 లక్షలు డిమాండ్ చేసింది. సన్నీ అంత పెద్ద మొత్తాన్ని ఇవ్వడానికి నిరాకరించడంతో అదే రోల్ కోసం నేరుగా టిప్స్ వారి 'భగత్‌సింగ్'లో నటించడానికి అవకాశం ఇవ్వమని వారిని సంప్రదించింది. పెద్దహీరోయిన్‌కి అంత చిన్న రోల్ ఇవ్వడం సమంజసంగా ఉండదని పంపేశారు. దాంతో ఐశ్వర్యారాయ్ మళ్ళీ సన్నీడియోల్ వద్దకు వచ్చి 30 లక్షలకే యాక్ట్ చెయ్యడానికి అంగీకరించింది. (ఐశ్వర్యారాయ్‌కి మరీ ఇంత అత్యాశ పనికిరాదు)

మొహం చంద్రబింబంలా వెలిగిపోయింది శాంతమ్మకి.

"...కానీ అంత అప్పు ఎలా తీరుస్తావు? ఎన్నాళ్ళలో తీరుస్తావు?" రామ్మోహనరావు గారు వేసిన ప్రశ్నతో అమావాస్యలో వెన్నెల్లా ఒక్కసారిగా ఆనందం మొత్తం హరించుకుపోయింది.

"...ఓ పని చేద్దాం! నేను నీకు డబ్బు ఇస్తాను. నువ్వు నాకు పైసా కూడా తిరిగి తీర్చనక్కర్లేకుండా నీకు నాకు ఇద్దరికీ ఆనందాన్నిచ్చే ఉపాయం ఒకటి ఉంది.."

"అదేంటో చెప్పండి బాబు, మీకు నచ్చినట్లు చేస్తాను. మిమ్మల్నే నమ్ముకొని వచ్చాను. అంతా మీ దయ మీదే ఆధారపడి ఉంది బాబు" ఆశగా అడిగింది.

"నీ మొగుడు పోయిన తరువాత నుంచీ సంసార సుఖానికి నోచుకుని ఉండవు. నీకిష్టమైతే ఆ సుఖాన్ని నేను నీకు ఇస్తాను. అలాగయితే నువ్వు నాకు అప్పు తీర్చనక్కర్లేదు. సరికదా! నాతో సుఖాన్ని కూడా అనుభవించవచ్చు. నిర్ణయం నీకే వది...లే..."ఇంకా రామ్మోహనరావు మాటలు పూర్తికాక ముందే ఒక్కసారిగా ఎగసిపడ్డ ఉప్పెనలా రామ్మోహనరావు చెంప మీద చాచి కొట్టి, తన వైధవ్యానికి బాధ పడుతూ అక్కడి నుంచి వెళ్ళిపోయింది శాంతమ్మ. అవకాశం రాక మంచి వాళ్ళుగా, శ్రీరామచంద్రుడిలా మిగిలిపోయే ఎంతోమంది మగవాళ్ళలో రామ్మోహనరావు ఒకడు.

"అమ్మా! ఫీజు కట్టడానికి డబ్బు కుదిరిందా?" కొంచెం ఆశగా ఆసక్తితో అడిగాడు సంతోష్.

"లేదు నాన్నా! అదే ప్రయత్నిస్తున్నాను."

"పోనీలేమ్మా! నేను చదువు మానేసి ఏదయినా కూలి పని చేసుకుంటాను. నా జీవితం ఇంతే అనుకుంటాను." చదువుకోలేకపోతున్నాననే బాధతో జీవితం మీద విరక్తి చెందిన వాడిలా మాట్లాడుతున్న కొడుకుతో "వద్దు చిన్నా! నువ్వు చదువుకోవాలి. మంచి ఉద్యోగం చేసుకొని జీవితాంతం సుఖంగా ఉండాలి. ఈ కష్టాలు నాతోనే ఆగిపోని. నిన్ను ఎలాగయినా చదివిస్తాను. డబ్బు తెస్తాను" అంటూనే అంతవరకూ బాధతో కూర్చున్న శాంతమ్మ బాధ్యతతో అప్పుకోసం ప్రయత్నించింది. తెలిసిన ప్రతి వారి దగ్గర 'ఛీ' అనిపించుకునేటంత వరకూ ప్రాధేయపడింది. ఎవ్వరూ దయ చూపకపోయేసరికి ఇంటికొచ్చి ఒంటరిగా కూర్చుని తన పేదరికం కొడుకు భవిష్యత్తుకి అడ్డం పడుతున్నందుకు బోరున ఏడ్చింది. డబ్బున్న వారి కళ్ళకి కాషులు, కాస్ట్లీ ప్రపంచం మాత్రమే కనిపిస్తాయి. వాళ్ళకి ఈ కన్నీళ్ళ రుచి పెద్దగా తెలియదు. పేదవారి కంటికి ఈ ప్రపంచంలో ఏదీ కనిపించదు. ఎందుకంటే ఏది చూడాలన్నా కళ్ళ ముందున్న కన్నీళ్ళే కనిపిస్తాయి.అంతటి కన్నీళ్ళలోనూ శాంతమ్మకి కనిపించిన ఒకే ఒక దారి రామ్మోహనరావు. తప్పయినా ముప్పయినా ఆ పాపం తనే అనుభవించాలని నిశ్చయించుకొని రామ్మోహనరావు ఇంటికి వెళ్ళింది. డబ్బు, కామం ఈ రెండూ ఓ చెడ్డవాని చేత తప్పు చేయిస్తే, ఆకలి అవసరం, మంచివాడి చేత తప్పు చేయిస్తాయి. హర్షద్ మెహతా ఆశ వెనుక కారణం 'డబ్బు' అయితే, తాళి కట్టిన అర్ధాంగిని హరిశ్చంద్రుడు అమ్మేయటానికి కారణం 'అవసరం'. అందాలను అమ్ముకొని జీవించే ఆడవారి 'ఆ...' అరుపుల వెనక 'ఆకలి' కేకలు వినిపిస్తే, ఆడదానితో అనుభవం కోసం అంగడిలో వెతికే వారి మనసు కోరుకునేది కామం.

✻ ✻ ✻


శాంతమ్మ ఫీజు కట్టి సంతోష్‌ని కాలేజీలో జాయిన్ చేయటంతో అంతవరకూ సలహాలు ఇచ్చిన వాళ్ళంతా చెవులు కొరుక్కోవటం ప్రారంభించారు.పెద్దగా ఏమీ లేకపోయినా పెద్ద కథలా చెప్పుకోవటం ప్రారంభించారు శాంతమ్మ గురించి. నూటికి తొంభైమంది తమలో ఉన్న గొప్పతనాలని, ఎదుటి వారిలో ఉన్న లోపాలను మాత్రమే గొప్పగా చెప్పటానికి ఇష్టపడతారు. ఎవరు ఏమనుకున్నా సరే తన కొడుకు భవిష్యత్ కోసం ఆ బాధలన్నింటినీ తన గుండెల్లోనే బంధించేసింది శాంతమ్మ.

సంతోష్ కాలేజీలో అడుగు పెట్టాడు.అంతా కొత్త ప్రపంచం. కొత్త పరిచయాలు. కొత్త అనుభూతులు, అంతా ఎంతో అందంగా

## ప్రీతీజింతా ప్రేమ ముచ్చట్లు

సొట్టబుగ్గల బ్యూటీ ప్రీతీజింతా సంజయ్‌దత్ పేరు వినగానే ఆనందంతో గంతులేస్తోందని, ఒకప్పుడు వారిద్దరూ ప్రేమకలాపాలు సాగిస్తు న్నారని వచ్చిన వార్త నిజమేనని బాలీవుడ్‌లో అందరి నోటా వినిపిస్తోంది. ఇప్పటికి కూడా ప్రీతీజింతా సంజయ్‌దత్ ప్రేమ మత్తులో మునిగి తేల్తోంది. (రెండవ భార్య రియా పిళ్ళైతో విడిపోయి మూడో పెళ్ళికి సిద్ధంగా ఉన్న సంజయ్‌దత్ ఈ మాట వింటే ఎంత ఆనందపడతాడో కదా?)





## కరణ్ రాణీల జోడి

కరణ్ జోహార్‌తో గోవిందా ప్రియురాలు రాణీ ముఖర్జీ ఈ మధ్య చెట్టాపట్టాలేసుకుని తిరుగు తోంది. ఘాటుగా ప్రేమాయణం 'సాగిస్తోంది. ఈ విషయమై రాణీ ముఖర్జీని కదిలిస్తే 'సినిమాల్లో ఛాన్స్‌ల కోసమా లేక కరణ్‌ని వివాహం చేసుకుని అతని భార్యగా మారాలన్న ఆశ'' అంటే అటువంటిది ఏమీ లేదే అంటోంది. రాణీకి గోవిందా అండ ఉన్నవంతవరకూ సినిమాలకు కొదవలేదు. కేవలం కరణ్‌ని వివాహం చేసుకోవడానికే అలా చేస్తోందని బాలీవుడ్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. *(ఇక గోవిందా పని గోవిందా!)*

కనిపిస్తుంది సంతోష్‌కి. సంతోష్ ఉన్న వయసు అలాంటిది. 'టీనేజ్' మంచి నుంచి చెడుకి, శాశ్వతం నుంచి క్షణికానికి, ఆలోచన నుంచి ఆవేశానికి, లక్ష్యం నుంచి ప్రేమకు, అమ్మ నుంచి అమ్మాయి వైపుకు మొగ్గుచూపే అందమైన దశ. ఓ కీలకమైన ప్రాయం ఈ టీనేజ్. సహజంగా పరిమళించే పువ్వు కంటే, పెర్‌ఫ్యూమ్‌లతో పట్టించిన పై పై మెరుగులనే ఇష్టపడతారు ఈ వయసులో ఉన్న అమ్మాయిలు,అబ్బాయిలు. చాలామంది కుర్రాళ్ళలాగే సంతోష్ కూడా సంధ్య అనే అమ్మాయి విషయంలో ప్రేమలో పడ్డాడు. సంతోష్ ఊహలకు స్నేహితులు చేసే ప్రోత్సాహం సంతోష్ తానొక హీరోనని, తన కోసం వెతుక్కుంటూ వచ్చిన హీరోయిన్ సంధ్య అని భావించేటట్టు చేసింది.

"అమ్మా...! పండక్కి ఎన్ని జతల బట్టలు తీస్తున్నావు?"

"నువ్వు ఈ నాలుగు వందల రూపాయలతో ఏదైనా ఒక మంచి జత తీసుకో చిన్నా. నేను వంద రూపాయలలోపు చీర ఏదైనా తీసుకుంటాను" అని నాలుగు వందలు సంతోష్‌కి ఇచ్చింది శాంతమ్మ.

"ఏంటమ్మా ఈ ముష్టి నాలుగు వందల రూపాయలతో మంచి డ్రస్ ఎలా తీసుకోమంటావు? మంచి డ్రస్ కావాలంటే కనీసం ఎనిమిది వందలు కావాలి" తన కుటుంబ పరిస్థితిని మరిచిపోయి అమ్మాయి ముందు అందంగా కనిపించడమే ధ్యేయంగా అన్నాడు సంతోష్.

"మన దగ్గర ఉన్నవి ఈ ఐదు వందల రూపాయలే నాన్నా! పోనీ ఈ సారికి ఐదు వందలతో ఏదైనా డ్రస్ తీసుకో. మళ్ళీ వచ్చే పండక్కి నీకు నచ్చినట్లే ఖరీదైన డ్రస్ తీసుకుందువు కాని. ఏం నాన్నా!" అమ్మపై అలిగిన కొడుకుని బుజ్జగిస్తూ, చీరకోసమని దాచుకున్న వంద రూపాయలు కూడా సంతోష్‌కి ఇచ్చేసింది శాంతమ్మ.

* * *

ఇంకో మూడు రోజుల్లో సంధ్య పుట్టిన రోజు. సంధ్యకు గోల్డ్ చైన్ గిఫ్ట్‌గా ఇస్తే బాగుంటుంది. అందుకు రెండు వేల రూపాయలయినా కావాలి. ఎలా...? ఎలా...? చేతిలో పుస్తకం పట్టుకొని చదువుకుంటున్నట్లే కనిపిస్తున్న సంతోష్ ఆలోచనలు మాత్రం సంధ్య చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 'అమ్మను అడిగితే...!' మెరుపులా ఆలోచన రావటంతోనే చేతిలో ఉన్న పుస్తకం క్రింద పడవేసి మెరుపుకంటే వేగంగా వంట గదిలోనున్న అమ్మ దగ్గరకు వెళ్ళాడు..

"అమ్మా!..."

"ఏం చిన్నా...ఏం కావాలి?"

"అదీ...నాకు రెండు వేల రూపాయలు కావాలమ్మా!"

"రెండు వేలా!...దేనికిరా?" అదిరిపడి అడిగింది శాంతమ్మ.

"దేనికంటే...కాలేజీలో ఫీజు కట్టాలి"తడుముకుంటూ అబద్ధం చెప్పాడు.

"ఇప్పుడు ఫీజు ఏంట్రా, మొదటే అంతా కట్టేశాము కదా!" అమాయకంగా అడిగింది.

"అదేంటమ్మా! నేనేదో అనవసరంగా ఖర్చు పెడుతున్నట్లు మాట్లాడతావు?" అంటూ అమ్మ మీద నెమ్మదిగా కసురుకున్నాడు.


"అది కాదురా! ఇప్పటికిప్పుడు అంత డబ్బంటే ఎలా తెచ్చేది? కొంచెం ముందుగా చెప్పిన బాగున్ను కదా!"

"అంత చేతకానప్పుడు చదివించటం ఎందుకమ్మా?" కోపంగా అనేసి అక్కడ నుంచీ బయటకు వెళ్ళిపోయాడు సంతోష్. ఆ మాట వినగానే శాంతమ్మ మనసు చివుక్కుమంది. కొద్దిసేపు తనలో తనే బాధ పడింది. ఆ తరువాత "నేను చిన్నాని అలా అడగం నాదే తప్పు. పాపం వాడి మనసు ఎంత బాధ పడిందో ఏంటో?" అని తనని తానే మనసులో తిట్టుకొని డబ్బులు కోసమని పెట్టె తెరచిచూసింది.అందులో వున్న చిల్లర, దేవుడి హుండీలో వున్న చిల్లరంతా కలిపితే రెండు వందల రూపాయలు కూడా దాటక పోవటంతో, తన భర్త చనిపోయిన తరువాత నుంచీ అతని గుర్తుగా దాచుకున్న మంగళ సూత్రాలను అమ్మి, ఆ డబ్బును సంతోష్‌కి ఇచ్చింది శాంతమ్మ.

* * *

"అమ్మా! ఏమయింది? ఎందుకు పడుకున్నావు?" బయట నుంచి ఇంట్లోకి రాగానే మంచం మీద పడుకొని వున్న అమ్మను చూసి అడిగాడు సంతోష్. "జ్వరంగా వుంది నాన్నా.

**(64వ పేజీ చూడండి)**



# అమ్మా!...

(61వ పేజీ తరువాయి)

అందుకే కాసేపు పడుకున్నాను. నీకు అన్నం, కూర అవి వండేశాను. నాకు చాలా నీరసంగా వుంది. ఈ రోజుకి నువ్వే పెట్టుకోమ్మా!" చాలా నీరసంగా చెప్పింది శాంతమ్మ.

ఒంట్లో బాగోకపోతే బాధ్యతలు ఎవరికైనా బరువుగానే వుంటాయి. కాబట్టి ప్రక్కకు నెట్టేస్తారు. ఒక్క అమ్మ తప్ప. ఎందుకంటే తమ పిల్లలకి వండి పెట్టటాన్ని ఏ తల్లి ఓ బాధ్యతగా స్వీకరించదు బరువు కావటానికి. కేవలం ప్రేమగా మాత్రమే చూస్తుంది.

"నువ్వు మాత్రలు ఏమైనా వేసుకున్నావా?" అడిగాడు సంతోష్.

"లేదు వేసుకోలేదు. ఇప్పుడేమీ వెళ్ళక్కర్లేదు, కానీ నువ్వు బయటికి వెళ్ళినప్పుడు ఏమైనా మాత్రలు తీసుకొని రామ్మా!" కొడుకుని కష్టపెట్టడం ఇష్టం లేక అంది శాంతమ్మ. సంతోష్ భోజనం చేసి, నోట్ బుక్‌లో గ్రీటింగ్ ఒకటి పెట్టుకొని "అమ్మా! నేను చదువుకోవటానికి మా ఫ్రెండ్ ఇంటికి వెళ్ళొస్తాను" అంటూ బయటకు వెళ్తుంటే "చిన్నా! జాగ్రత్త. తొందరగా ఇంటికి వచ్చెయ్" అని ప్రేమతో అంది శాంతమ్మ.



**సిన్మా నిర్మాణంలో రవీనా**

రవీనా టాండన్ హీరోయిన్‌గా సన్యాసం పుచ్చుకోబోతోందనే వార్తలు బాలీవుడ్‌లో బలంగా వినిపిస్తున్నాయి. నటనతో విసిగిపోయిన రవీనా సినిమా నిర్మాణ రంగంలో ప్రవేశించాలను కుంటోంది. 'సహారా గ్రూప్ ఆఫ్ కంపెనీస్'కి చెందిన వ్యక్తిని రవీనా త్వరలో వివాహమాడనున్న వారి డబ్బును పెట్టుబడిగా పెట్టి సినిమాలు తీస్తే మాత్రం నష్టం ఏముంది! (సహారా గ్రూప్‌ను దేవుడే కాపాడాలి)

* * *

"హ్యాపీ వేలెంటైన్స్‌డే సంధ్యా" నోట్ బుక్‌లోని గ్రీటింగ్ తీసి, సంధ్యకి ఇస్తూ గ్రీటింగ్స్ చెప్పాడు సంతోష్.

"థ్యాంక్యూ అండ్ సేమ్ టు యూ" అంటూ అందంగా రిప్లై ఇచ్చింది సంధ్య.

"సంధ్యా! నీతో ఎప్పటి నుంచో ఒక్క విషయం చెప్పాలని ఉంది. అది ఈ రోజు చెప్తేనే బావుంటుందని ఇంత వరకూ చెప్పలేదు. నేను నిన్ను ప్రేమిస్తున్నాను సంధ్యా! ఐ లవ్ యూ" ఎన్నో రోజులుగా గుండెల్లో దాచుకున్న మాటని గొంతు విప్పి వణుకుతూ చెప్పాడు.

"నేను నిన్ను ఎప్పుడూ అలాంటి దృష్టితో చూడలేదు సంతోష్. ఓ ఫ్రెండ్‌గానే భావించాను. కానీ నువ్వు...చ ఇంత ఫూలిష్‌గా ఆలోచిస్తావనుకోలేదు" అంటూ ఇన్నాళ్ళుగా సాగిస్తున్న నాటకానికి తెర దించేసి అక్కడి నుంచి వెళ్ళిపోయింది సంధ్య. సంధ్య మాటలు విన్న సంతోష్‌కి ఒక్కసారిగా గుండె పగిలినట్లయింది. ఊహించని జవాబు ఎదురవటంతో తల బద్దలయిపోయినంత బాధ కలిగింది. స్నేహితుల ముందు తన పరువు ఏమవుతుందో అన్న ఆలోచన మరింత ఆత్మన్యూనతకు దారి తీసింది. అంతవరకూ సంధ్యే తన ప్రాణమనుకున్న సంతోష్‌కి అప్పుడు, ఆ క్షణం తన ప్రాణం తనే తీసుకోవాలనిపించింది. ఆవేశాన్ని అర నిముషం ఆపుకొని ఆలోచిస్తే అనర్థాలకు చోటు దొరకదు ఎక్కడా. కానీ ప్రేమ చేసుకున్న పాపమో,ప్రేమికుల పాలిట శాపమో కానీ ప్రేమలో ఆలోచన కంటే ఆవేశం ఉన్న వాళ్ళే ఎక్కువ. 'ఇంక ఈ జీవితం వృధా. నేను బ్రతకటం దండగ' అన్న ఆలోచన సంతోష్ బుర్రలో సుడిగుండాలులా తిరిగాయి. అంతే ఆ ఆవేశంలో అమ్మ గురించి కూడా ఆలోచించకుండా చనిపోవటానికి వెళ్ళి ట్రైన్ క్రింద తల పెట్టేశాడు. ఒకే ఒక్కక్షణంపాటు ప్రపంచం మొత్తం బద్దలయ్యేలా అరిచాడు "అ....మ్మా..." అని. అంతవరకూ ఆలోచనల్లో రాని అమ్మ, ఆఖరి క్షణంలో గుండె పొరల్ని చీల్చుకుని వచ్చేసింది.

సంతోష్ శవానికి ఆ రోజు సాయంత్రమే అంత్యక్రియలు జరిగిపోయాయి. చీకటి పడింది. శాంతమ్మ ఇప్పుడు మానసికంగా, భౌతికంగా ఒంటరిదైపోయింది. ఒళ్ళో సంతోష్ ఫోటో పెట్టుకొని, గోడకు చేరబడి ఒంటరిగా కూర్చుంది శాంతమ్మ.

ఈ ప్రపంచంలో ఎంతమంది పుట్టినా, ఎంతమంది గిట్టినా సృష్టి ధర్మం మారదు. కాల చక్రం ఆగదు. సూర్యుడు ఉదయించాడు. ఎవరి పనుల్లో వారు నిమగ్నమైపోవటం ప్రారంభించారు. శాంతమ్మ పక్కింట్లో వున్న ఆడవాళ్ళు ఓసారి మొక్కుబడిగా పరామర్శించిపోదామని శాంతమ్మ ఇంటికి వచ్చారు.

"శాంతమ్మా...! శాంతమ్మా...!" ఒకరి తరువాత ఒకరు పిలిచారు. లోపల్నుంచి జవాబు లేకపోవటంతో చేరదీసి వున్న తలుపుని తోసుకొని లోపలికి వెళ్ళారు. శాంతమ్మ బోర్లా పడుకుని ఉండటం చూసి, 'ఇంకా లేవనట్లుంది' అని అనుకొని శాంతమ్మని నెమ్మదిగా భుజం తడుతూ లేపాలని చూశారు. కానీ శాంతమ్మ లేవకపోవటంతో బోర్లా పడుకున్న శాంతమ్మని పక్కకు తిప్పారు. సంతోష్ ఫోటోని చేతితో పట్టుకొని గుండెలకు హత్తుకొని ఉంది శాంతమ్మ. శాంతమ్మ శరీరంలో చలనం లేదు. శాంతమ్మ చనిపోయింది. కానీ గుండె కొట్టుకుంటుంది. ఆ గుండె చప్పుడు చెవులకి, స్టెతస్కోప్‌లకి వినపడేది కాదు.

"చిన్నా...బాబూ చిన్నా!..." ఆమె ఆత్మ సైతం, అనురాగంతో వెతుకుతోంది...పరితపిస్తోంది... ❀

## ముద్దులు

తారాడు చందురుడు
తనవైపు వస్తుంటె
సందె పైదవి సిగ్గు
ఎరుపులో తొడి ముద్దు
తరగంచు విరుపులో
తానమాడిన చోట
కిరణవీణకు మెట్టు
మెట్టులో ఒక ముద్దు
ఇరు సంజె వాకిళుల
తలుపు తీశావంటె
పుడమి చదలకు రోజ
పుధియ జవ ముద్దు
అందె కట్టిన పదము
సందడించిన చోట
నాదాన తోచునది
నవకాల నడముద్దు
జంట వైనము వెంట
జమిలి ఊసులు మోయు
పరువాల పడతికి
పై చాటు పెడముద్దు

\- సాంధ్యశ్రీ